షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 220 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 22 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 220 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 22, 2024 PAGES : 8 PRICE : 3/-

## రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా ?

నాలుగు రాష్ట్రాల ఎన్నికలకోసం నడ్డా కొనసాగింపు

న్యూఢిల్లీ,జూన్21(షణ్ముఖవెలుగు): బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో ఆ పార్టీ నేతగా కొనసాగే

మిగతా 2లో..



# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

ఎన్‌డిఎ విజయంతో మరోమారు అధికారం

కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ

ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు

శ్రీనగర్‌లో యోగాసనాలు వేసిన ప్రధాని

యోగాతో ఆరోగ్యాన్ని సాధించవచ్చని వెల్లడి

శ్రీనగర్,జూన్21(షణ్ముఖవెలుగు): 'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల అంచనాలకు అనుగుణంగా

మిగతా 2లో..





# రాజసంగా నిండు సభలోకి

## నెరవేరిన చంద్రబాబు శపథం

సిఎంగానే సభలోకి అడుగుపెట్టిన బాబు

టిడిపి శ్రేణులు ప్లకార్డులతో స్వాగతం

హర్షధ్వానాల మధ్య సభలోకి వచ్చిన సిఎం



అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): చంద్రబాబు చేసిన ప్రతినను నిలబెట్టుకున్నారు. అయిదేళ్ల క్రితం 23 స్థానాలకే పరిమితమైన స్థాయి నుంచి.. అసెంబ్లీలో వ్యక్తిత్వ హననం, తన కుటుంబ సభ్యులకు జరిగిన అవమానం, అధికార పక్ష సభ్యుల వ్యక్తిగత ధూషణల నేపథ్యంలో ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ, తిరిగి ఈ సభకు ముఖ్యమంత్రిగానే వస్తానని సవాలు చేసిన చంద్రబాబు రెండున్నరేళ్లు తిరిగేసరికీ అన్నంత పనీ చేశారు. నిజానికి అంతకు మించే చేశారు. తనను, తన పార్టనీ తీవ్ర అవమానాలకు గురిచేసిన వైసీపీకి ప్రతిపక్షహోదా సైతం లేకుండా చేసి తలెత్తెకుని అసెంబ్లీలో అడుగుపెట్టారు. మెజార్టీ సాధించి సిఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపరడంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. అది నేడు నెరవేరింది. సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీకి చంద్రబాబు వచ్చారు. తొలుత అక్కడి మెట్ల వద్ద ప్రణమిల్లి లోపలికి అడుగుపెట్టారు. అనంతరం శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు

మిగతా 2లో..

## అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రోటెం స్పీకర్

తొలుత చంద్రబాబు, తరవాత పవన్ కళ్యాణ్ ప్రమాణం

అనంతరం మంత్రులతో ప్రమాణం చేయించిన స్పీకర్

తదుపరి ప్రమాణం చేసిన మాజీ సిఎం జగన్

ప్రమాణం అనంతరం సభను వీడివెళ్లిన వైకాపా నేత

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాసనసభలో తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేశ్, ఎన్‌ఎండీ ఫరూక్ ప్రమాణం చేశారు. పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి,

మిగతా 2లో..

## డిప్యూటి సిఎం పవన్ ఓఎస్డీగా కృష్ణతేజ

అంగీకరించిన సిఎం చంద్రబాబు

డిప్యుటేషన్ కోసం కేంద్రానికి లేఖ

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఓఎస్‌డీగా కేరళలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి మైలవరపు వీఆర్ కృష్ణతేజ నియామకం దాదాపుగా ఖరారు అయినట్లే అంటున్నారు. సాధారణంగా ఆర్‌డీఓ స్థాయి అధికారులను మంత్రులకు ఓఎస్‌డీలుగా నియమిస్తారు. అయితే పవన్‌కల్యాణ్ కోసం.. ఐఏఎస్ అధికారి అయిన కృష్ణతేజ నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కృష్ణతేజ గతంలో

మిగతా 2లో..

## ఈపురుపాలెంలో మహిళ హత్య

కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ కర్తవ్యం

మహిళల రక్షణకు మరిన్ని కఠిన చర్యలు

ఈపూరుపాలెం ఘటనపై కఠిన చర్యలు తీసుకోండి

డిజిపి తిరుమలరావుకు సిఎం చంద్రబాబు ఆదేశం

యువతి హత్య అత్యంత దారుణం

సెం ఆదేశాలతో ఈపూరుపాలెం వెళ్లిని మంత్రి అనిత

ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

తమను ఆదుకోవాలంటూ రామాపురం మత్స్యకారుల వినతి

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలో తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సుచరిత(21) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కూతురు ఎంత సేపటికి తిరిగి

మిగతా 2లో..

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవం

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక


మిగతా 2లో..



## నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం అసెంబ్లీకి వచ్చారు. రెండున్నరేళ్ల తర్వాత సభకు విచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు కుటుంబ సభ్యులను అవమానించడంతో శపథం చేసి వెళ్లిన సంగతి తెలిసిందే.

మిగతా 2లో..



## ఐదేళ్ల అవినీతిపై విచారణ జరగాల్సిందే

బిజెపి ఎంపి సిఎం రమేశ్ డిమాండ్

అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): ఐదేళ్లుగా ఈ అసెంబ్లీ వైపే రాలేదని.. ఇప్పుడు అతి పెద్ద విజయంతో వచ్చామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. అసెంబ్లీ లాబీల్లో ఎంపీ సీఎం రమేష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్నారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయన్నారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల కేటాయిపుల్లోనూ అక్రమ లావాదేవీలు చోటు చేసుకున్నాయని సీఎం రమేష్ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖలో కూడా అవినీతి జరిగిందన్నారు. శాఖల వారీగా అవినీతి ఎక్కడెక్కడ జరిగిందో వెలికి తీయాలన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

ఆర్థిక సంఘం నిధుల మళ్లింపుపై ఆగ్రహం

అధికారులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసిన డిప్యూటి సిఎం



అమరావతి,జూన్21(షణ్ముఖవెలుగు): రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు.

మిగతా 2లో..

## జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి

విజయవాడ,జూన్21(షణ్ముఖవెలుగు): వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు సింగిల్ డిజిట్ వస్తుందని వైకాపా నేతల సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, దీన్ని సహించలేక ప్రజలు తగిన తీర్పు ఇచ్చారన్నారు. జగన్ చేసిన అరాచక పాలనకు ఫలితాన్ని త్వరలో అనుభవించి తీరుతారన్నారు. అక్రమాస్తుల కేసు విచారణలో కోర్టు

మిగతా 2లో..

# జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

మొదటిపేజీ తరువాయి..

మె÷–లటెక్కేందుకు ఆయన సిద్ధంగా ఉండాలన్నారు. లిక్కర్‌లోనే రూ.లక్షల కోట్లు దోపిడీ చేశారని, ల్యాండ్, మైనింగ్ మాఫియాతో వేల కోట్లు అక్రమంగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. సర్వేపల్లిలోనే దాదాపు వెయ్యి ఎకరాల భూమి కాజేశారన్నారు. రాష్ట్రాన్నిప్రైవేటు ఎస్టేట్‌లా మార్చుకోవాలని చూశారని, దీనికోసం గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రానికి చాలా నష్టం చేశారని సోమిరెడ్డి అన్నారు. దుర్మార్గాలు చేసిన వారిని ఎన్నికల్లో ప్రజలు సంహరించారని చెప్పారు. జగన్ వైఫల్యం వల్లే అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌కు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రజలు తమకు అవకాశం ఇచ్చారని బాధ్యతగా పాలిస్తామన్నారు.

# డిప్యూటి సిఎం పవన్ ఓఎస్డీగా కృష్ణతేజ

మొదటిపేజీ తరువాయి..

కేరళ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ, పర్యాటకశాఖ డైరెక్టర్, ఎస్సీ అభివృద్ధిశాఖ డైరెక్టర్, అలప్పుజ జిల్లా కలెక్టర్‌గా సేవలందించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కృష్ణతేజ రెండు రోజుల కిందట సచివాలయంలో పవన్‌కల్యాణ్‌ను కలిశారు.త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా కృష్ణతేజ అందించిన సేవలకు గాను జాతీయ బాలల రక్షణ కమిషన్ ఆయనను పురస్కారానికి ఎంపిక చేసింది. బాలల హక్కుల రక్షణలో త్రిసూర్ జిల్లాను ఆయన దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. 2023 మార్చిలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి.. దాతల సహకారంతో ఉన్నత చదువులకు చేయూత అందించారు. కరోనా సమయంలో భర్తలను పోగొట్టుకున్న 35 మంది వితంతువులకు ఇళ్లు నిర్మించడంతో పాటు 150మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఐఏఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆయన అద్భుత పనితీరుతో తనదైన ముద్ర వేస్తున్నారు.

## నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు నాయుడు సభకు రావడంతో ఆయన సతీమణీ భువనేశ్వరి సంతోషపడ్డారు. సోషల్ మీడియాలో ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ రాశారు. ఆనాడు సభలో చంద్రబాబు శపథం చేశారని.. ఈ రోజు అదే సభలో ముఖ్యమంత్రిగా అడుగిడారని పేర్కొన్నారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎదురెదురుగా ఉన్న దృశ్యాన్ని భువనేశ్వరి ఆసక్తిగా తిలకించారు.

# ఈపురుపాలెంలో మహిళ హత్య

మొదటిపేజీ తరువాయి..

రాకపోవడంతో వెతుకుతూ వెళ్లిన తల్లికి స్థానిక గర్ల్స్ హైస్కూల్ సమీపంలో కుమార్తె సుచరిత మృతదేహం కనిపించింది. ఈ క్రమంలో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. .సుచరిత మృతిని అత్యాచారం, అనంతరం హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఘటన వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ యువతి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాగా..సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీజీపీ ద్వారకా తిరుమలరావు భేటీ అయ్యారు. బాపట్ల జిల్లా ఈపూరుపాలెంలో యువతి హత్య ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని డీజీపీ.. సీఎంకు వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. త్వరలోనే పోలీస్ యంత్రాంగం ప్రక్షాళన ఉ ంటుందని డీజీపీకి స్పష్టం చేశారు. ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని చంద్రబాబు వెల్లడించారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలిచ్చారు. ఈపూరుపాలెం ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడేలా వ్యవహరించాలని ఆదేశించారు. త్వరలోనే పోలీస్ యంత్రాంగం ప్రక్షాళన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. శాంతిభద్రతలు తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని చంద్రబాబు తెలిపారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీజీపీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈపూరుపాలెం ఘటనలో దోషులకు వెంటనే కఠిన శిక్ష పడేలా ఆధారాలు సేకరించాలని సీఎం ఆదేశించారు. అనంతరం సచివాలయం నుంచి ఉ ండవల్లిలోని నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకున్నారు.

కాగా, ఇప్పటికే పోలీస్ శాఖలో ప్రభుత్వం ప్రక్షాళన మొదలుపెట్టింది. కొందరు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. మరిన్ని బదిలీలు జరగొచ్చని సమాచారం. అటు, కీలక శాఖల్లో పలువురు ఐఏఎస్‌లు సైతం బదిలీ అయ్యారు. చీరాల మండలం ఈపురుపాలెంలో బహిర్భూమికి వెళ్లిన యువతి దారుణ హత్యకు గురైందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. యువతిపై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ తల్లిదండ్రులు కూడా చూడలేని అచేతన స్థితిలో యువతి ఉందన్నారు. ఇలాంటి సంఘటన చూస్తుంటే సభ్యసమాజంలో ఉ న్నామా.. లేదా అని భయం వేస్తుందని చెప్పారు. గంజాయి , డ్రగ్స్ మత్తులో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు చాలా జరిగాయన్నారు. యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్‌గా స్పందించారని చెప్పారు. నిందితులను వెంటనే పట్టుకోవాలని ఆదేశించారని అన్నారు. ప్రభుత్వం నుంచి యువతి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. యువతి కుటుంబానికి రూ. 10 లక్షలు పరిహారాన్ని చంద్రబాబు ప్రకటించారని చెప్పారు.గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. త వైసిపి ప్రభుత్వంపై ప్రభుత్వంపై హోం మంత్రి వంగల పూడి అనితకు బాపట్ల జిల్లాలోని వేటపాలెం మండలం రామాపురం మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం వద్ద హోంమంత్రి కాన్వాయ్‌కి అడ్డంగా వచ్చి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# రాజ్యసభ పక్షనేతగా జెపి నడ్డా ?

మొదటిపేజీ తరువాయి..

అవకాశాలున్నాయని తెలుస్తోంది. జేపీ నడ్డా బీజేపీ అధ్యక్ష పదవి ఈ నెలతో ముగియనుంది. అయితే మరికొద్ది మాసాల్లో నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల క్రతువు పూర్తయ్యే వరకు పార్టీ అధినేతగా కొనసాగాలంటూ పార్టీలోని అగ్రనాయకత్వం జేపీ నడ్డాకు సూచించినట్లు సమాచారం.అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరొకరికి నియమించే అవకాశముంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ నుంచి జేపీ నడ్డా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ కేబినెట్‌లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మోదీ తొలి కేబినెట్‌లో సైతం ఆయన ఇదే శాఖను నిర్వహించారు. ఇక 2020లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు జేపీ నడ్డాకు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం విదితమే.

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవం

ఏకగ్రీవమైంది. తెదేపాలో సీనియర్ నేతగా కొనసాగుతున్న అయ్యన్న.. కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత సీనియర్ నేత. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాది 1983లో తొలిసారి నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ విజయం సాధించారు. పలుశాఖలకు మంత్రిగా పనిచేశారు. గతంలో కంటే ఈసారి 24,756 ఓట్ల మెజార్టీతో నర్సీపట్నం ప్రజలు గెలిపించారు. ఏకగ్రీవం కావడంతో శనివారం ఉదయం అసెంబ్లీలో అధికారిక ప్రకటన చేయనున్నారు. తదుపరి ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోబెడతారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు. అలాగే సీజనల్ వ్యాధుల వ్యాప్తి నిరోధంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరాలో లోపాల వల్ల విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నమవుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల కట్టడికి నియంత్రణ విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### అసెంబ్లీ సమావేశాలు
# ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఆనం రామనారాయణరెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్ తదితరులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యులు ప్రమాణం చేశారు. వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్‌కు వెళ్లిపోయారు. అంతకుముందు అసెంబ్లీ వెనుక గేటు నుంచి ప్రాంగణంలోకి జగన్ వచ్చారు. గతంలో ఆయన సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి మందడం మీదుగా సభకు వచ్చేవారు. అమరావతి రైతులు నిరసన తెలుపుతారని భావించి వేరే మార్గంలో సభకు వచ్చినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చినా ఆయన లోపలికి వెళ్లలేదు. సభ ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత వెళ్లారు. తన ప్రమాణస్వీకార



సమయం వచ్చినపుడే సభలో జగన్ అడుగుపెట్టారు.

చంద్రబాబు ప్రమాణం చేస్తుండగా సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. బాబు సభలోకి అడుగు పెట్టగానే చప్పట్లతో స్వాగతం పలికారు.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

మొదటిపేజీ తరువాయి..

తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి



సాధించలేకపోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్తేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు. ఇదంతా గతమని, ఇప్పుడు ఇండియా సుస్థిర ప్రభుత్వ శకంలోకి అడుగుపెట్టిందని, ప్రజాస్వామ్యం మరింత పటిష్టమైందని అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతలో జమ్మూకశ్మీర్ పాత్ర కీలకమని చెప్పారు. మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీరియత్ కోసం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నకలలు సాకారం కానున్నాయని అన్నారు. ఈ ఎన్నికలతో జమ్మూకశ్మీర్ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, తద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలు సైతం జరుగుతున్నాయని చెప్పారు. రూ.1,500 కోట్ల విలువచేసే 84 ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను గురువారం ప్రారంభించనున్నట్టు కూడా ప్రధాని ఈ సందర్భంగా ప్రకటించారు. రూ.1,800 కోట్లతో వ్యవసాయరంగానికి చెందిన ప్రాజెక్టులను ప్రారంభించ నున్నామని, కొత్త జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించనున్నామని చెప్పారు. గత పదేళ్లలో కశ్మీర్ స్టార్టప్‌లు, స్కిల్ డవలప్‌మెంట్, క్రీడల్లో ముందుకు దూసుకెళ్లిందని, పాలిటెక్నిక్ సీట్లు పెరిగాయని, న్యూ స్కిల్స్‌కు అవకాశాలు పెరగాయని, ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ నిర్మాణాలతో పాటు కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం కూడా జరుగుతోందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో శాంతి స్థాపనకు అవరోధం కలిగించే టెర్రరిస్టులకు గుణపాఠం చెప్పేందుకు తమ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుకాడదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శ్రీనగర్‌లోని దాల్ సరస్సు నద ఒడ్డున యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. షేర్–ఏ–కశ్మీర్ సమావేశ కేంద్రం వద్ద ప్రధాని మోడీ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని, యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయని, యోగాతో శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయని, యోగా నేర్పే మహిళలకు పద్మ శ్రీ అవార్డు కూడా దక్కిందని మోడీ ప్రశంసించారు. భారత దేశంలో అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని, యోగా, ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతోందని, యోగా ఇవాళ కోట్ల మందికి దైనందిన కార్యక్రమంగా మారిందని కొనియాడారు. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనని అడిగారని, యోగా ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతోందన్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ 7000 మందితో యోగా చేయవలసి ఉండగా వర్షం కారణంగా కార్యక్రమానికి అంతరాయం కలిగింది. కార్యక్రమాన్ని ఇండోర్ స్టేడియంకు మార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. యోగాను ప్రపంచ మంచికి శక్తివంతమైన ఏజెంట్‌గా చూస్తోందని మోదీ తెలిపారు. యోగా మనకు జీవించడంలో సహాయపడుతుందని అన్నారు. ఇది మనలోని లోతైన భావాలతో కలుపుతుందని, మన చుట్టూ ఉన్నవారి సంక్షేమాన్ని గ్రహించడంలో యోగా సహాయపడుతుందన్నారు. నేటి ప్రపంచంలో యోగా అనేది ఒక విజ్ఞాన శాస్త్రమని, మనిషి మనసుపై దృష్టి పెట్టడమే దీనికి పరిష్కార మర్గామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు, విశ్వవిద్యాలయాలు యోగాపై పరిశోధనలను ప్రచురిస్తున్నాయి. యోగా ఇప్పుడు పరిమితం కాదు. ప్రపంచం కొత్త యోగా ఆర్థిక వ్యవస్థను చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు యోగాను నేర్చుకోవడానికి భారతదేశానికి వస్తున్నారని మోదీ వెల్లడించారు. ఇది యోగా టూరిజాన్ని పెంచుతోందని మోదీ తెలిపారు. ప్రస్తుతం 100కి పైగా సంస్థలు ఆయుష్ మంత్రిత్వ శాఖ యోగా బోర్డు ద్వారా ధృవీకరించ బడినందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రమంగా యోగా చేసే వారి సంఖ్య పెరుగు తోందన్నారు. యోగ ద్వారా మనం పొందుతున్న శక్తిని అనుభూతి చెందగలమని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా దేశంలోని ప్రజలకు, ప్రపంచంలోని ప్రతి మూలలో యోగా చేస్తున్న వారికి ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని, జర్మనీలో ఇవాళ కోటిన్నర మంది నిత్యం యోగా చేస్తున్నారని, ప్రపంచ యోగా గురువుగా భారత్ మారిందన్నారు. అంతర్జాతీయ యోగా గురించి 2014లో ఐరాసలో ప్రస్తావించినప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 177 దేశాలు సమర్థించాయని గుర్తుచేశారు. అప్పటినుంచి యోగా దినోత్సవం రికార్డు సృష్టిస్తుందని అన్నారు.ఇకపోతే భారత సరిహద్దుల్లో మంచుతో ఉన్న ఎత్తైన శిఖరాల మధ్య ఆర్మీ సైనికులు యోగా దే సందర్భంగా యోగా సాధన చేశారు. అంతేకాదు మంచు మధ్య యోగా చేస్తూ సూర్య నమస్కారాలతో ఫిట్‌గా ఉండాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. దీంతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా మెళకువలు నేర్చుకున్నారు. రోవైపు తూర్పు లడఖ్‌లో కూడా ఆర్మీ సైనికులు యోగా ఆసనాలు వేశారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా చేస్తూ కనిపించారు. ఈ దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.
అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశంలోని అనేక చారిత్రక కేంద్రాల్లో మంత్రులు, పిల్లలు, మహిళలు సహా అనేక మంది పాల్గొని యోగా చేస్తున్నారు. యోగా ద్వారా శారీరక అవయవాలతో పాటు మనస్సు, మెదడు, ఆత్మకు సమతుల్యత చేకూరుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని వెల్లడించారు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత లభిస్తాయని నిపుణులు వివరించారు. మంచి ఆరోగ్యానికి... యోగా బాటలు వేస్తుందని అన్నారు. యోగాతో శాంతివస్తుందని మహర్షులు, ఆచార్యులు చెప్పారన్నారు. యోగాతో ప్రపంచానికి శాంతి లభిస్తుందన్నారు. యోగా మనల్ని బలవంతులుగా చేస్తుందన్నారు. ఆరోగ్యం, శాంతి, సంతోషానికి సూచిక యోగా అని అన్నారు. కొన్నేళ్ల క్రితం అయితే ఆధ్యాత్మిక కేంద్రాల్లోనే యోగా కనిపించేదని, కానీ ప్రస్తుతం ప్రపంచం నలుమూలలా విస్తరించిందన్నారు.

# రాజసంగా నిండు సభలోకి

మొదటిపేజీ తరువాయి..

ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత శాసనసభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా నాయకులను ఢీకొట్టారు. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. గెలిచిన పార్టీ నాయకులు ఓడిన నాయకులను విమర్శించడం, ప్రతిపక్షం సైతం అధికార పక్షంపై రాజకీయ విమర్శలు చేయడం సహజం. కానీ జగన్ మార్కు కక్ష సాధింపు రాజకీయం మాత్రం ఆయన ఎదురు చూసింది కాదు. ఎన్నడూ లేనన్ని అవమానాలూ, కక్ష సాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకుల ఆర్థిక మూలాల్ని దెబ్బతీశారు. ఆత్మస్థైర్యాన్ని నీరుగార్చారు. అక్రమ అనంతరం సైతం చంద్రబాబు పార్టీని, క్యాడర్ ని నిలబెట్టుకునేందుకు ఎంతో శ్రమించారు. రాష్ట్రమంతటా సభలు, సమావేశాలతో పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. నవయువకుడిలా రాష్ట్రంలో ఎక్కడ సమస్య జరిగినా ఎలుగెత్తి చాటారు. అమరావతిపై పోరాడారు. జంగారెడ్డి గూడెంలో నాటు సారా మరణాలపై గళమెత్తారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారు. ఈ క్రమంలోనే తాను ఏదైతే జీవితంలో



సభ్యులు వంత పాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడం తో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారు. ఇన్నేళ్లూ పరువు కోసం బతికాను. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. మీ అందరికీ ఓ నమస్కారం' అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైకాపాపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెట్టారు. చంద్రబాబుకు అసెంబ్లీలో ఎదురైన అవమానాలు చూసిన వారెవ్వరూ మళ్లీ ఆయన పుంజుకోగలుగుతారని ఊహించి ఉండరు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబుకి మొదటి 40 ఏళ్లు ఒక ఎత్తయితే ఈ అయిదేళ్లు ఒకెత్తు. ఈ విషయం చంద్రబాబే స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ఎన్నోసార్లు చెప్పారు. గతంలో ఆయన మహా మహా నాయకులతో పనిచేశాం. కానీ ఈ రెండున్నరేళ్లలో పడ్డ అవమానాలు ఎప్పుడూ చూడలేదు. వ్యక్తిగతంగా, పార్టీపరంగా అవమానించారు. ఏ పరువు కోసం ఇన్నేళ్లుగా బ్రతికానో.. . నా కుటుంబం, నా భార్య విషయం కూడా సభలోకి తీసుకొచ్చి దారుణంగా అవమానించారు' అని భావోద్వేగానికి లోనయ్యారు. తిరిగిఇన్నాళ్ల తరువాత ఆయన ముఖ్యమంత్రిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. అసెంబ్లీలో శపథం కేసులు బనాయించారు. భౌతిక దాడులు, హింస యథేచ్ఛగా సాగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినా అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు.ఏకంగా చంద్రబాబు ఇంటిపైకి ఓ నేత మందీమార్బలంతో దండెత్తినా చర్యల్లేవు. చంద్రబాబుపై, తెదేపా నాయకులపై వైసీపీ నాయకులు వెకిలి మాటలతో రెచ్చిపోతోంటే నిలువరించాల్సిన జగన్ అసెంబ్లీలో వారిని నవ్వుతూ ప్రోత్సహించారు. చివరికి తన భార్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడేసరికి చంద్రబాబు తట్టుకోలేక పోయారు. తిరిగి ముఖ్యమంత్రయ్యాకే అసెంబ్లీకొస్తానంటూ శపథం చేసి బయటకు వచ్చారు. మీడియా సమావేశంలో ఎప్పుడూ హుందాగా ఉండే మనిషి కన్నీటి పర్యంతమయ్యారు. పెద్ద పెద్ద నాయకులతో పనిచేశాం. కానీ ఈ రెండున్నరేళ్లలో చూడకూడదనుకున్నారో అది కూడా చూశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎ37 గా ఆయన్ని అరెస్టు చేయడంతో 53 రోజులు జైలు జీవితం సైతం గడిపారు. అక్కడి నుంచే పార్టీకి ఆదేశాలిస్తూ కుమారుడు లోకేష్ సాయంతో కార్యక్రమాలు రూపొందించారు. ఏపీ హైకోర్టు ఆరోగ్య కారణాల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో బయటకు వచ్చారు. జనసేన, భాజపాతో కలిసి 164 స్థానాలతో చరిత్రలో లేని విజయం సొంతం చేసుకుని, జగన్ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం లేకుండా చేసి సింహంలా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు చంద్రబాబు. అయితే తాను జైలులో ఉన్న సమయంలో తనకు జనసేన అధినేత పవన్ అండగా నిలిచిన తీరుని చంద్రబాబు మరువలేదు. ఇప్పటికీ చంద్రబాబు పలు సందర్భాల్లో పవన్ తనకు, పార్టీకి నైతిక స్థైర్యం ఇచ్చిన సంగతి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన తరువాత సైతం ఆయనకు తన ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించారు. అంతే కాకుండా తన ఫొటోతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ పవన్ ఫొటో కూడా ఉండాలని ఆదేశించి తన మనసులో పవన్ స్థానమేంటో చూపించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాధితులకు అండగా నేనున్నా

- అగ్ని ప్రమాద ఘటనపై చలించిపోయిన మంత్రి నారాయణ
- దివ్యాంగ మహిళ సజీవ దహనం బాధాకరం
- ప్రభుత్వం నుంచి అన్ని విధాలా ఆదుకుంటాం
- ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి రూ.1 లక్ష
- సొంత నిధులు రూ.15వేలు ఆర్థిక సాయం అందచేసిన ఎంపీ వేమిరెడ్డి
- ఒక నెలలోనే ఇల్లు కోల్పోయిన బాధితులకి ఇల్లు కట్టిస్తాం
- అప్పటి వరకు టిడ్కో గృహాల్లో వసతి ఏర్పాటు
- గాయాలైన వారికి నారాయణలో ఉచిత చికిత్స అందిస్తాం
- బర్మాషెల్ గుంటలో అగ్ని ప్రమాద బాధితుల్ని
- పరామర్శించిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- అగ్ని ప్రమాద బాధితులకి ఆర్థిక సాయం అందచేసిన మంత్రి



(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 21)

నెల్లూరు నగరం రంగనాయకులపేట బర్మాషెల్ గుంటలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో సుమారు 13 పూరి గుడిసెలు అగ్నికి దగ్ధమవడంతోపాటు...ఆ మంటల్లో ఓ దివ్యాంగ మహిళ సజీవ దహమైంది. అప్పటికప్పుడు రాష్ట్ర మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్పందించి...కలెక్టర్, జేసీ, కమిషనర్, ఫైర్ అధికారుల్ని అప్రమత్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకొని...బాధితులకి అండగా నిలవాలని ఆదేశించారు. అదే విధంగా తన సొంత నిధులను టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతల ద్వారా బాధిత కుటుంబాలకు అందచేశారు. మృతి చెందిన నాగలక్ష్మి కుటుంబానికి రూ. 50వేలు, ఒక్కో కుటుంబానికి రూ. 15వేలు వంతున ఆర్థిక సాయం అందించారు. ఈ క్రమంలో శుక్రవారం మంత్రి నారాయణ నెల్లూరుకు విచ్చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన బర్మాషెల్ గుంట ప్రాంతానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కలెక్టర్ ఎం. హరినారాయణన్, కమిషనర్ వికాస్ మర్మత్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధు, మైనార్టీ నేత ఇక్బాల్, టీడీపీ నేతలు, ముఖ్య నాయకులతో కలిసి ఆయన చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును ఆయన బాధితుల్ని అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలిని చూసిన నారాయణ

(తరువాయి 4లో...)

# ఉల్లాసంగా.... ఉత్సాహంగా....!





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 21)

ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు శుక్రవారం శాసనసభలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అద్దంకి నియోజకవర్గం నుంచి గెలిచి విద్యుత్‌శాఖ మం త్రిగా బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే మంత్రి సురేష్ పై భారీ మెజార్టీతో గెలిచి మూడు సార్లు హ్యాట్రిక్ కొట్టి రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యేగా ఎం ఎం కొండయ్య, ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్ల జనార్థన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యేగా బి ఎన్ విజయ్‌కుమార్, కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్‌రెడ్డి లు ప్రమాణస్వీకారం చేశారు. అలాగే వైసీపీ నుంచి గెలిచిన దర్శి ఎమ్మెల్యేగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా తాటిపర్తి చంద్రశేఖర్ లు కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిలు రాష్ట్ర స్థాయిలో మంత్రులుగా ఉండడంతో జిల్లాకు బాస్ గా దామచర్ల జనార్థన్ వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే ఆయన జిల్లాలో దర్శి నుంచి ఓటమి పాలైన గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం నుంచి ఓటమి పాలైన గూడూరి ఎరిక్షన్ బాబు, కొండపి ఎమ్మెల్యేగా డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి గెలుపుకు సహకరించిన దామచర్ల జనార్థన్‌కు రాష్ట్ర స్థాయిలో మంచి పదవులు ఇప్పించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. దీనికి తోడు జిల్లా కేంద్రానికి చెందిన ఎమ్మెల్యే కావడంతో జిల్లా రాజకీయమంతా ఆయన చుట్టే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌లు కూడా ప్రమాణస్వీకారం అనంతరం వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని కోరారు. కాగా జిల్లాలోనే ఇద్దరుగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజలకు అండగా ఉంటూ కార్యకర్తలకు భరోసా ఇస్తూ ప్రజా సమస్యల

(తరువాయి 4లో...)

# యోగాతో ఆరోగ్యం

## కలెక్టర్ దినేష్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 21)

యోగాసనాల సాధనాతో ఆరోగ్యకరమైన జీవనంతోపాటు సమాజంలో ఆత్మ స్థైర్యంతో జీవించడానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలోని జిల్లా జైలులో జైలు సూపరింటిండెంట్ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జైలు శాఖ అధికారులు, ఆయుష్ అధికారులు, ఖైదీలు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఖైదీ సోదరులు జాతీయ జెండాను చేతపట్టి చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా జైలు లో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. యోగాసనాల సాధనాతో ఆరోగ్యకరమైన జీవనంతోపాటు సమాజంలో ఆత్మ స్థైర్యంతో జీవించడానికి వీలుంటుందన్నారు. లైఫ్ చేంజ్ మూమెంట్ గా యోగాను పరిగణలోకి తీసుకుని దైనందిన జీవితంలో ప్రతి రోజూ యోగాసనాలు సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే యోగాసనాలు, సూర్య నమస్కారాలు ఆవశ్యకతను తెలియచేస్తూ వారిలో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఇటీవల 3200 మంది స్కూల్ విద్యార్థులతో ఒక గంటా 45 నిమిషాల పాటు విరామం లేకుండా పతంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 సార్లు సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించటం జరిగిందన్నారు. ఏదో క్షణికావేశంలో చేసిన పొరపాటు, తప్పుల వలన ఇక్కడకు రావడం జరిగిందనీ, తమ జైలు జీవితంలో యోగాసనాలు, సూర్య నమస్కారాలు వంటి కార్యక్రమాలను ప్రతి రోజూ సాధన చేయడం ద్వారా మంచి నడవడిక అలవర్చుకోవడంతో పాటు జీవితంలో మంచిగా జీవనం సాగించడానికి అవకాశం ఉంటుందన్నారు. యోగాసనాలు యొక్క ప్రాధాన్యత గుర్తించి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డే ప్రకటించబడిందన్నారు.'స్వయం , సమాజం కోసం యోగా"అన్న థీమ్‌తో ఈ ఏడాది యోగా డే ను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్



(తరువాయి 4లో...)

# జూలకంటి బ్రహ్మారెడ్డి అను నేను ఫలించిన సుదీర్ఘ నిరీక్షణ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 21)

మాచర్ల నియోజకవర్గం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరీక్షణ శుక్రవారం ఫలించింది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మారెడ్డి అను నేను.. అంటూ ప్రమాణం ప్రారంభించగానే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు టీవీల ముందు కూర్చుని హర్షద్వానాలు చేశారు. చరిత్ర తిరగరాసే విధంగా రికార్డ్ మెజార్టీ సాధించిన బ్రహ్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తుండటంతో ఇన్ని సంవత్సరాలు తాము పడిన కష్టానికి ఫలితం లభించిందని ఆనంద భాష్పాలు రాల్చారు. పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప.... పల్నాడు ప్రజల బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు తాను ముందు ఉంటానని, తనకు మద్దతు ఇవ్వాలనే నినాదంతో ప్రచార పర్వాన్ని నిర్వహించారు. బ్రహ్మారెడ్డికి మాచర్ల నియోజకవర్గం ప్రజలు బ్రహ్మారథం పట్టడంతో భారీ విజయాన్ని నమోదు చేశారు. నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాగలవని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు. మాచర్ల నియోజకవర్గం మంచి రోజులు వచ్చాయని, ప్రజలు పలు కూడాళ్లలో చర్చించుకుంటున్నారు. బ్రహ్మారెడ్డి ప్రమాణ స్వీకారం మహోత్సవం సందర్భంగా పలు గ్రామాలలో పట్టణంలోని పలు కూడళ్లలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



# బాధితులకు అండగా నేనున్నా

చలించిపోయారు. తమ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని బాధితులెవరూ అధైర్య పడవద్దని వారికి భరోసా కల్పించారు. అనంతరం మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. అగ్ని ప్రమాదం ఘటన చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో 14 నివాసాలు దగ్ధం కావడం, ఓ వికలాంగ మహిళ సజీవ దహనం కావడం కలచివేసిందన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నేను అమరావతి పర్యటనలో చంద్రబాబుతో కలిసి ఉన్నానని...అందువల్లే రాలేకపోయానన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానన్నారు. వెంటనే ఆయన స్పందించి బాధిత కుటుంబానికి రూ. ఒక లక్ష ఆర్థిక సాయం చేయమని చెప్పారన్నారు. అదే విధంగా వెంటనే కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి ఇల్లు కాలిపోయిన బాధితులందరికి ఇళ్లు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అయితే ఒక నెల వ్యవధిలోనే బాధితులకి ఇల్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా బాధితులకి టిడ్కో గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ విషయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చెప్పడంతో...ఆయన వెంటనే నా తరపున కూడా బాధిత కుటుంబాలకి రూ. 15వేలు వంతున ఇవ్వమని చెప్పారన్నారు. కొన్ని సంఘటనలు తెలియకుండా జరిగిపోతాయని...వాటిని కూడా ఎదుర్కొనేందుకు మనంతా ధైర్యంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వారిని నెల్లూరు నారాయణ వైద్యశాలలో స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా చికిత్సలు అందచేస్తామని చెప్పారు. అనంతరం అగ్ని ప్రమాద బాధితులకి ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.1 లక్ష, ఎంపీ వేమిరెడ్డి సొంత నిధులు రూ.15వేలు రూపాయల చెక్కులను నారాయణ, అజీజ్, కలెక్టర్, కమిషనర్, రూప్‌కుమార్ యాదవ్‌లు అందజేశారు.

## జార్జిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21)**
డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్సిసి విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాశాల విద్యార్థుల చేత యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేగాక ఈ కార్యక్రమంలో యోగా యొక్క విశిష్టతను యోగా వల్ల కలిగే ప్రయోజనాలను సురేష్ చక్కగా వివరించారు. మనసును శరీరాన్ని ఏకం చేసేదే యోగా అని, దీని ద్వారా మనసును మన ఆదించుకోగలటానికి ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా వివరించారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, తమ సందేశములో ఆరోగ్యం పట్ల అదేవిధంగా మానసిక ఉల్లాసం పట్ల ప్రాధాన్యత గురించి వివరించి, శారీరక వ్యాయామం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు ఎన్సిసి ఏఎన్ఓ, ఎన్ఎస్ఎస్ పిఓ అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎన్సిసి కాడెట్స్, ఎన్ఎస్-ఎస్ వాలెంటీర్లు , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన యూత్ నాయకుడు కందుల రోహిత్‌రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 21)**
మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ముస్లిం వీధిలో ఉన్న ఉర్దూ మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మండల టిడిపి యూత్ నాయకుడు కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, వినయం, విధేయత కలిగి ఉండాలని అన్నారు. ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా సమయపాలన పాటించి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిన యెడల రాష్ట్ర ప్రభుత్వం నుంచి పొందే సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరు పొందుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పనిచేసేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలోని ప్రజా ప్రతినిధులు అందరూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చిందేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ జి.సుబ్బయ్య, ఎస్.కె మహబూబ్ బాషా, ఎస్కే ఖాసీం వలీ, ఎస్‌కే అఫ్రోజ్, ఎస్ కే ఖాదర్బాషా, పి జాన్ బనియన్, ఎన్ఆర్ఐ ఉద్యోగి వెలుగు కాశీరావు, ఈర్ల శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఈర్ల పెద్ద కాశయ్య, కే గంగాధర్ రెడ్డి, బి వెంకట నారాయణ, ఎస్‌కే ఇమాంసా, దొడ్డ సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం








సునీల్ మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా జైలులో నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యోగా సాధన వలన ఖైదీ సోదర్లల్లో ఉత్సాహం కనిపిస్తుందన్నారు. యోగాసనాలను నిత్య అలవా టుగా అలవర్చుకొని జైలు జీవితం అనంతరం మంచి మార్గంలో పయనించి సమాజానికి ఉపయోగపడేలా జీవనం సాగించాలన్నారు. జైలు సుపరింటెండెంట్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఖైదీ సోదరుల మధ్య జిల్లా జైలులో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యోగాసనాలు, సూర్య నమస్కారాలు సాధన వల్ల ఖైదీల ప్రవర్తనలో మార్పు వచ్చి వారు సమాజంలో మంచిగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలులో గత 10 రోజులుగా పతాంజలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖైదీ ఎంతో ఉత్సాహంతో యోగాసనాలు, సూర్య నమస్కారాలను సాధన చేయడం ఎంతో సంతోషం కలిగిందని, ఖైదీల మార్పుకు ఇలాంటి కార్యక్రమాలు పునాది లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జైలర్ రమేష్, ఆయుష్ డిపార్ట్మెంట్ ఆర్డిడి డాక్టర్ పద్మావతి, డిపార్ట్మెంట్ ఎస్ఎంఓ డాక్టర్ భ్రమరాంబ, జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య వర్మ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భీమ్ నాథ్, ఎంఈఓ కిషోర్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ, యోగాసనాలు, సూర్య నమస్కారాలు ప్రాధాన్యత, ఆవశ్యకత తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురువు పతంజలి శ్రీనివాస్‌ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శాలువ కప్పి మెమెంటోతో సత్కరించారు.

# ఉల్లాసంగా....ఉత్సాహంగా....!















పై ఏ విధమైన పోరాటాలు చేస్తారో వేచి చూడాల్సి ఉంది. అలాగే జిల్లాకు గత ఐదు సంవత్సరాలుగా హామీలుగా మిగిలి ఉన్న నిమ్జ్, దొనకొండ కారిడార్, సాగర్ జలాల సరఫరా, జిల్లా వెనుకబాటును అధిగమించేందుకు అధికార పార్టీతో ఏ విధమైన సంప్రదింపులు చేస్తారో, జిల్లా అభివృద్ధికి ఎంత మేరకు కృషి చేస్తారో వేచి చూడాల్సిందే....!

# మార్కాపురం డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయుల సమావేశం





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21)**
మార్కాపురం డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారిణి డి సుభద్ర హాజరయ్యారు. పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభించడం జరిగింది. బడి వయస్సు కలిగిన పిల్లలు బడిలో ఉండాలి. బడి బయట ఎవరూ ఉండకూడదు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా ఈరోజు మార్కాపురం ఉపవిద్యాశాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ అధ్యక్షతన మార్కాపురం డివిజన్ స్థాయి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి డి .సుభద్ర మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరం ప్రణాళికబద్దంగా.. విద్యార్థులు సమగ్ర వికాసానికి, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా..ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ నిబద్ధతతో పాఠశాలలు పనిచేయాలని ప్రధానోపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా స్కూల్ ఇన్ ఫ్రా ఇంప్రువమెంట్ ప్రోగ్రాంలో భాగంగా త్వరలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, పాఠశాల నిర్వహణలో రికార్డుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని డిజిటల్ తరగతులు ఇతర ల్యాబ్స్.పాఠశాల ఆటస్థలం తదితరములు గరిష్ట స్థాయిలో వినియోగించి విద్యార్థులు జీవితంలో గుణాత్మక మార్పుకు పాఠశాలలు వేదిక కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఈ.బి సెక్రటరీ వై వెంకట్రావ్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ మోడల్ స్కూల్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్ల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)**
శనివారం సాయంత్రం జరగబోయే ప్రియతమ నాయకులు, ఒంగోలు ఎంఎల్ఏ దామచర్ల జనార్దన్ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం 29వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ దాయనేని ధర్మా రావు ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో మాట్లాడి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సవ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## జిల్లా కలెక్టర్‌తో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. నెల్లూరు రూరల్ నియోజవర్గ సమస్యలు తెలిపారు. సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల







**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జూన్ 21)**
ఎమ్మెల్యేగా శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ముందుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కందులతో పాటు అమ్మవారిని దర్శించుకున్న వారిలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, నియోజకవర్గ టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, ఉదయ్ కేబుల్ అధినేత ఎస్ పరమేశ్వర్‌రెడ్డి, పార్టీ మైనారిటీ నాయకులు పటాన్ హుస్సేన్ ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం వైపు ఎమ్మెల్యే కందుల దృష్టి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)**
పొదిలి ఎన్జీఓ కాలనీలో పైపు లైన్ పాడై నీళ్లకోసం స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెంటనే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ నీటి సమస్య గురించి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని కమిషనర్ తెలిపారు. ఆరో వార్డు టీడీపీ ఇంచార్జి ముక్కర కిరణ్, రబ్బానీ కలిసి దగ్గరుండి పైప్‌లైన్ మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, ముక్కర కిరణ్, రబ్బానీలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. పొదిలి నగర పంచాయతీలో ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయండని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్థానిక టీడీపీ నాయకులకు తెలిపారు.

## నేడు నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)**
నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు మాజీ మంత్రి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరుగుతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి జిల్లాలోని 8 నియోజకవర్గాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, శాసన మండల సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వహించాలి

### కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు జూన్ 21)**
ఉద్యోగులు నైపుణ్యం పెంచుకుంటూ బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. కలెక్టరేట్లో అటెండర్లుగా విధులు నిర్వహిస్తున్న ఆరుగురు శుక్రవారం టైపిస్టుగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా వీరు కలెక్టర్ చేతుల మీదుగా ప్రమోషన్ ఉత్తర్వులు అందుకున్నారు. ప్రమోషన్ పొందిన వారిని కలెక్టర్ అభినందించి మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఇన్చార్జ్ పరిపాలనా అధికారి మల్లిఖార్జునరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులు నాణ్యమైనవిగా ఉండాలి

### జెసి గోపాలకృష్ణ





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 21)**
రేషన్ కార్డుదారులకు సరఫరా చేసే బియ్యం, నూనె, కందిపప్పు నాణ్యమైనవిగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఒంగోలులోని ఎం.ఎల్.ఎస్. పాయింటును సందర్శించి వీటిని పరిశీలించారు. రేషన్ సరుకుల నాణ్యతతో పాటు వాటి పరిమాణం కూడా నిబంధన ప్రకారం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కందిపప్పు ప్యాకెట్లను తూకం వేసి చూశారు. రేషన్ సరుకుల నిల్వకు సంబంధించిన రికార్డుల నిర్వహణ కూడా పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. వీటికి సంబంధించిన రికార్డులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఒంగోలు ఆర్డిఓ జివి సుబ్బారెడ్డి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, తూనికలు కొలతల శాఖ అధికారులు ఉన్నారు.

# మాగుంట పర్యటన ఇలా...



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)**
ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 22వ తేదీన జరిగే పర్యటన వివరాలను ఎంపీ మాగుంట కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. సాయంత్రం 4 గంటలకు మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో నిర్వహించు సమావేశంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 7.30గంటలకు ఒంగోలులో కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జీ నుంచి మినీ స్టేడియం వరకు తెలుగుదేశం, జనసేన , బీజేపి పార్టీలు నిర్వహించు విజయోత్సవ రాలీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో కలసి పాల్గొంటారు. సాయంత్రం 8.30గంటలకు టంగుటూరులోని మశీదు సెంటరులో టంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా విజయం సాధించిన మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు జరిగే సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.

# నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై న్యాయ విచారణ చేపట్టాలి

### కేంద్ర ప్రభుత్వం దీనికి పూర్తి బాధ్యత వహించాలి
### విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
### ఎస్ఎఫ్ఐ డిమాండ్






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)**
దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలపై విచారణ జరిపించాలి కోరుతూ ఒంగోలు సాయిబాబా గుడి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ నీట్ పరిక్ష పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తగా, కేంద్రంలో మోడీ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుంది. కొన్ని రోజులుగా నీట్ స్కాంపై అభ్యర్థులు గగ్గోలు పెట్టడంతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించినా పట్టించుకోని ప్రభుత్వం, చివరికి సుప్రీం కోర్టు కేంద్రానికి, నీట్‌ను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)లకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రెండు చోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని అంగీకరించారు. ఎన్‌టిఎను మెరుగు పర్చాల్సి ఉందని చెప్పుకొచ్చారు. అంతేతప్ప కుంభకోణంపై విచారణ జరిపిస్తామని కాని, అభ్యర్థులకు ఏవిధమైన న్యాయం చేస్తామని కాని తెలపలేదన్నారు. నీట్‌లో అక్రమాలు అవేవో సాధారణంగా చోటు చేసుకున్న చిన్న తప్పులన్నట్లు పేర్కొన్నారు తప్ప కించిత్తు పశ్చాత్తాపం వ్యక్తీకరించలేదు. మంత్రి నుంచి ఇన్నాళ్లకు వెలువడిన పేలవమైన స్పందనబట్టి నీట్ స్కాంను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కేందుకు తయారుగా ఉందని అర్థమవుతుందన్నారు. నీట్‌లో అవకతవకలే జరగలేదని కేంద్రం చెబుతూ వచ్చింది. బిజెపి ఏలుబడిలోని గుజరాత్‌లో అవకతకలు జరిగాయని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఒక్కసారిగా అక్రమాల పుట్ట పగిలినట్లయింది. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల, ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేశారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ కూడా చేశారు. మరోవైపు ఎన్‌డిఎ పాలనలోని బీహార్‌లో ప్రత్యేకంగా సిట్‌ను వేసి దర్యాప్తు చేయిస్తున్నారు. ఇప్పటికి 13 మందిని అరెస్ట్ చేశారు. వారిలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారూ ఉన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల కేంద్రంగా నీట్ స్కాం విస్తరించినట్లు అర్థమవుతోందన్నారు. గతంలో మధ్యప్రదేశ్‌లో శివ్‌రాజ్‌సింగ్ ప్రభుత్వంలో ఉద్యోగాల నియామకాల్లో జరిగిన వ్యాపం కుంభకోణం గుర్తుకొస్తోందన్నారు. కాగా కోర్టుల్లో విచారణ సందర్భంగా వెల్లడవుతున్న 'నీట్' అక్రమాలు అందరినీ నివ్వెరపరుస్తున్నాయి. 67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయి. వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన అరుగురు ఉన్నారు. ఒఎంఆర్ షీట్లలో ఒక విధంగా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయి. అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయి. ఈ అక్రమాలు మచ్చుకు మాత్రమే. నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూడొచ్చన్నారు. వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా ఒకే ఎంట్రన్స్ టెస్ట్ ఉండాలంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్‌ను 2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ప్రవేశపెట్టింది. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో నీట్ సరైనది కాదని పలు రాష్ట్రాలు అభ్యంతరం పెట్టాయి. సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టమన్న ఆందోళనలు బలంగా వ్యక్తమయ్యాయి. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల దోపిడీకి అవకాశం ఇవ్వడమేనన్న విమర్శలూ వచ్చాయి. అయినా బిజెపి సర్కారు పెడచెవినపెట్టి తాను అనుకున్నది చేసింది. ఆచరణలో ఆ ఆందోళనలన్నీ నిజమయ్యాయి. ఎన్‌టిఎ పనితీరు లోప భూయిష్టంగా తయారైందని పేపర్‌లీక్, ఇతర అవకతవకలు, అక్రమాలు స్పష్టం చేస్తున్నాయి. మే 5న నిర్వహించిన నీట్ పరీక్షను 24 లక్షల మంది రాశారు. వారి భవిత అగమ్యగోచరం కావడం బాధాకరం. సుప్రీం, లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపిస్తేనే కుంభకోణం, దానితో సంబంధం ఉన్న వారి గుట్టు రట్టవుతుంది. కనీసం న్యాయస్థానం నియమించిన వారితోనైనా విచారణ జరిపిస్తే న్యాయం న్యాయం జరిగే వీలుంది. సిబిఐ అంటే, ఈ మధ్య కాలంలో ఆ సంస్థను మోడీ సర్కారు ఏ విధంగా ఆడిస్తున్నదీ చూస్తున్నాం. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా సర్వోన్నత న్యాయస్థానానికి నిజం చెప్పి సమగ్ర దర్యాప్తునకు ముందుకు రావడం బాధ్యత అనిపించుకుటుందన్నారు. తక్షణమే నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలి అనీ, రాష్ట్రాల హక్కులు స్వయంప్రాతిపత్తిని కాపాడాలన్నారు. పరీక్షల నిర్వహణ నుంచి ఎన్టీఏను తప్పించాలని,పరిక్షల పేరుతో విద్యను కేంద్రీకరించడం ఆపాలి అనీ, కేంద్రం ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భాదిత విద్యార్థులకు న్యాయం విచారణ జరిపించాలి అనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి బండి వీరాస్వామి, ఆనంద్, అఖిల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి

### టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)**
ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు మరిన్ని సౌకర్యాలు చేయాలని, నెల్లూరు మునిసిపల్ కమిషనర్ వికాస్ మర్మత్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్‌తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలిసి శుక్రవారం మాట్లాడారు. బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయనకు వివరించారు. ఈ పండగకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అధికారుల సహకారంతో రొట్టెల పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని వసతులు కల్పించి, అంగరంగ వైభవంగా రొట్టెల పండుగను నిర్వహిస్తామన్నారు. నెల్లూరు నగర కార్పొరేషన్‌లో మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి భారీ కుంభకోణానికి పాల్పడడం దురదృష్టం, ఇటువంటి చర్యలు పురావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , నగర మున్సిపల్ కమిషనర్‌కి సూచించారు. ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఈ చర్యల్లో పాల్పడ్డ అధికారులైనా, అనాధికారులైన, రాజకీయ నాయకులైన సరే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఫోర్జరీ కుంభకోణంలో ఇంజనీరింగ్ అధికారులే కాకుండా లైసెన్స్ హోల్డర్స్, ఈ ఫోర్జరీ చేసిన పత్రాలను ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు సబ్మిట్ చేసే ప్రక్రియలో నలుగురు కార్పొరేటర్లు పాత్ర కీలకమన్నారు. ఈ కుంభకోణనికి పాల్పడిన లైసెన్స్ కలిగిన వ్యక్తులకు లైసెన్స్ రద్దు చేయాలని, అధికారులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా, అదేవిధంగా నలుగురు కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు పటాన్ సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, టిడిపి నాయకులు షంషుద్దీన్, అరవ శ్రీనివాసులు, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవగాహన సదస్సు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21)**
మార్కాపురం జార్జి కాలేజీ లో వరల్డ్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాల సుందర రావు మాట్లాడుతూ చెడు సహవాసాలకు దూరంగా ఉండాలని, జీవితాలను దుర్భర స్థితికి తీసుకుపోయే సారాయి, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల దరిదాపులకు పోకుండా, తల్లిదండ్రులు మీపై పెట్టిన నమ్మకాన్ని నెరవేరుస్తూ, బాగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్, రూరల్ ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# జులై 7న కర్నూలులో జరిగే మాదిగ కవాతును జయప్రదం చేయండి

### మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తోరటి ఆనంద్ మాదిగ





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 21)**
జులై 7న కర్నూల్ నందు జరిగే ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల వసంతాల మాదిగ కవాతును జయప్రదం చేయాలని ప్రకాశం జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు తోరటి ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో మార్కాపురం డివిజన్ స్థాయి ఎంఆర్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల కార్యకర్తల సమీక్ష సమావేశం మార్కాపురం నియోజకవర్గ ఎంఎస్పీ ఇన్‌చార్జి పందిటి కాశిరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ, మాహజన సోషలిస్టు జిల్లా అధ్యక్షుడు తోరటి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి, రాజు మాదిగలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తోరటి ఆనందు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు కృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించబోయే మాదిగ కవాతును డివిజన్లోని ప్రజలందరూ జయప్రదం చేయాలన్నారు. అందుకు నాయకులు, కార్యకర్తలు, గ్రామాల వారీగా యువతను పెద్ద సంఖ్యలో సమీకరణలు చేసి పెద్ద ఎత్తున పాల్గొన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్పిఎస్ అధికార ప్రతినిధి వినయ్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీవరత్నం, కనిగిరి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, కోటయ్య మాదిగ, పోలయ్య మాదిగ, శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**ఆరోగ్యంగా ఉండండి**

**దబ్బులు సంపాదిస్తాం కాని ఆరోగ్యం సంపాదించలేం**

**ప్రతి ఒక్కరు యోగా,వ్యాయమం చేయండి**

**ప్రపంచం యోగా దినోత్సవం సందర్భంగా**

**పొదిలిలో బైక్ ర్యాలీ**





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21) పొదిలి పట్టణంలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా అభిమానులు స్థానిక గోశాల నుంచి విశ్వనాథపురం జూనియర్ కాలేజ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం వస్తాయన్నారు. బిజిలైఫ్‌లో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుడదని సూచించారు. ఈ సందర్భంగా యోగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురు యోగా విశిష్టత గురించి తెలియజేస్తూ ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం క్రమం తప్పకుండా యోగా చేస్తు ప్రజలకు ఔత్సహికులకు అవగాహన కల్పిస్తున్న కొందరిని యోగా అభిమానులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మొర్రి పిచ్చయ్యను వరించిన అంతర్జాతీయ యోగా అవార్డు 2024




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 21) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు 10.వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వల్లూరి ఫౌండేషన్ సంస్థ వారు యోగా అవార్డు-2024ను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య యోగా గురించి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్య సమితిలో యోగా ప్రాముఖ్యతను ప్రస్తావించి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జూన్ 21వ తేదీని ప్రతిపాదించగా సాధారణ సభ్యత్వం గల దేశాలు ఆమోదించాయి. యోగా సాధనతో మనస్సు, శరీరం ఆరోగ్యంగా ఉంటాయి. యోగా మన దేశపు అతి ప్రాచీన ఆరోగ్య సూత్రమన్నారు. జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా పదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యమన్నారు. ఒత్తిడి, ఆందోళ, నిరాశను తగ్గించడానికి సహాయపడుతుందన్నారు. తాను పాఠశాలలో విద్యార్థుల యొక్క మానసిక ఒత్తిడిని తగ్గించడానికి యోగా సాధన చేయిస్తున్నట్లు తెలిపారు. అవార్డును తనకు ప్రదానం చేసిన సంస్థ అధ్యక్షులు శ్రీనివాస రాజుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

## డ్వామా పీడీకి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21) గత 15 రోజులుగా నిలిచిపోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో డ్వామా పిడి. బి. అర్జునరావుకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీ నుండి నేటి వరకు జిల్లా అంతటా ఉపాధి హామీ పనులు ఆగిపోయాయన్నారు. వ్యవసాయ పనులు పూర్తిగా లేని ఈ కాలంలో ఉపాధి హామీ పనుల మీదనే పేదలంతా ఆధారపడి జీవిస్తుంటారని అన్నారు. ప్రతి ఏడాది ఈ నెలలో రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో గ్రామాలకు గ్రామాలే తరలి ఉపాధి హామీ పనుల్లో ఉండే వారిని తెలిపారు. అటువంటిది ఎన్నికల కౌంటింగ్ అనంతరం నూతన ప్రభుత్వం రావటం తో క్షేత్రస్థాయిలో అధికారుల బదిలీలు ఇతర కారణాల చేత పనులు ఆగిపోయాయని తెలిపారు. వెంటనే జిల్లా అధికారులు చొరవ చేసి పనులు కల్పించాలని వారు కోరారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం వేతన దారులు పని కోరిన కాలంలో పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉంటుందని, నిరుద్యోగ భృతి ఇస్తారా? పని కల్పిస్తారా అని పిడిని కోరారు. అలాగే గత ఆరు వారాలుగా చేసిన పనికి వేతనాలు విడుదల కాలేదని, రెక్కల కష్టం మీద ఆధారపడే కూలీలకు వేతనాలు సకాలంలో ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, ప్రతి గ్రూపుకి టెంట్, మెడికల్ కిట్టు ఇవ్వాలని, మజ్జిగ మంచినీళ్లు పనిముట్లు పాత పద్ధతిలోనే ఇవ్వాలని కోరారు. వేతనదార్లు పని ప్రదేశంలో ప్రమాదవశాస్తూ మరణిస్తే 10 లక్షలు పరిహారం ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని వారు కోరారు. డ్వామా పీడీ బి.అర్జునరావు మాట్లాడుతూ పనులు ఆగిన మాట వాస్తవమేనని, మూడు రోజుల్లో (24 సోమవారం నుండి) పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు, నూతన మంత్రివర్గం చేసిన సూచనలు, సలహాలు తీసుకుంటున్నామని ఉపాధి పనిని పేదలకు మరింత చేరువయ్యేలా చేసేందుకు శక్తి మేరకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి బకాయిలు ఈ నెలాఖరులోపు విడుదల అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# మన్నేపల్లికి ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 21) మే నెల 31న బేస్తవారిపేట గవర్నమెంట్ బీసీ బాలుర హాస్టల్లో వసతి గృహ సంక్షేమ అధికారిగా పనిచేస్తున్న బాల్యమిత్రుడు మన్నేపల్లి ప్రసాద్‌ను ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు, అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ మన్నేపల్లి ప్రసాదు ఏ హాస్టల్ నందు పనిచేసిన తల్లిదండ్రులు, విద్యార్థుల యొక్క మన్ననలు పొంది మంచి పేరు పెట్టారు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాల్యమిత్రులు అర్ధవీడు మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఇమ్మడి తిరుపతయ్య, కంభం యుటిఎఫ్ నాయకులు వరికుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన్నెపల్లి ప్రసాదు గత ముప్పై మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఎన్నో సేవలందిస్తూ 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషమని తెలిపారు. అనంతరం మరొక బాల్య మిత్రుడు దూదేకుల సబేన్న మాట్లాడుతూ మన్నేపల్లి ప్రసాదును ఈరోజు బాల్యమిత్రులు ప్రేమాభిమానాలతో ఘనంగా సత్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి



ప్రసాదు సతీమణి లక్ష్మీదేవి, పవన్ కుమార్ సుబ్బలక్ష్మి రమాదేవి, మౌనిక, హరిప్రసాద్,వేణు, తదితరులు పాల్గొని అభినందనలు అభినందనలు తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీత మన్నేపల్లి ప్రసాదు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల్య మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# పత్తిలో రసం పీల్చు పురుగులు, పచ్చ దోమ పురుగులు నివారణ చర్యలు చేపట్టాలి

## వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్





(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, జూన్ 21) పత్తిలో రసం పీల్చు పురుగులు, పచ్చ దోమ పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయాధికారి షేక్ మహమ్మద్ పాపినేని పల్లి గ్రామంలో సాగుచేసిన ప్రత్తి పంటను పరిశీలించారు. రసం పీల్చు పురుగులు, పచ్చదోమ, అక్కడక్కడ తెల్లదోమలను గమనించి వాటిని నివారణ చర్యలు గమనించి వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంటమార్పిడి పద్ధతిని ప్రతి 2-3 సంవత్సరములకు ఒకసారి విధిగా పాటించాలన్నారు. పొలంలో, చుట్టూ వరిసరాల్లో తుత్తురు బెండ, ఉమ్మెత్త, వయ్యారి భామ వంటి కాలుపు మొక్కలు లేకుండా చేసుకోవాలి. పైరు తొలిదశలో సింథటిక్, పైరిత్రాయిడ్ మందులు పిచికారి చేయరాదన్నారు. చేను చుట్టు 4 సార్లు జొన్న పంటను సాగుచేసుకోవాలి. పచ్చదోమ ఆకుకు 2, తెల్లదోమ ఆకుకు 6 పురుగులు గమనంచినపుడు 5శాతం వేపగింజల కషాయం, వేప నూనె వంటి వాటిని పిచికారి చేసి పురుగులను, గుడ్లను అరికట్టవచ్చును. తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు డైపెన్ ధురాన్ 1.5 గ్రా థయోమితాక్సిన్ 0.4 గ్రా, ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా, ఎసిఫేట్ 1.5గ్రా వంటి మందులను మార్చి మార్చి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఇమ్మాన్, రైతులు పాల్గొన్నారు.

# డేటాల్ హ్యాండ్‌వాష్ పరిశుభ్రత,సంప్రదాయం పై అవగాహన







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 21) మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాలలో డేటాల్ బానేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ, సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మొదటి బ్యాచ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ట్రైనింగ్‌లో దోర్నాల, పెద్దారవీడు, త్రిపురాంతకం మండలాల నుంచి 50 మంది సైన్స్, నోడల్ టీచర్స్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖ అధికారి సుభద్ర, డిప్యూటీ విద్యా శాఖ అధికారి చంద్ర మౌళీశ్వర్ , పెద్దారవీడు మండలం విద్యా శాఖ అధికారులు హెడ్‌మాస్టర్ చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల లో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత సంప్రదాయంను ఏవిధంగా సుస్థిరంగా తీసుకెళ్లాలని శిక్షణ కార్యక్రమంలో వివరించారు. టీచర్ కరిక్యూలవమ్ మాన్యువల్‌లోని అంశాలను తెలియచేయటం , తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ పాఠాశాలలో నిర్వహించాల్సిన ఆక్టివిటీస్ గురించి రిసోర్స్ పర్సన్ శిక్షణ ఇచ్చారు, హైజిన్ కార్నర్, బడ్డీ కిట్‌లపై అవగాహన డెమో ద్వారా క్రీములు, వైరస్ ఏవిధంగా ఒకరు నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందనేది చూపించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ టీచర్స్‌కి శాలువా, మెమోంట్‌తో అభినందించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో డీబీఎస్ఐ ప్రాజెక్ట్ స్టేట్ మేనేజర్ ఏఎస్ కుమారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్ష్మి తోడేటి, రిసోర్స్ పర్సన్ డాక్టర్ పావని పాల్గొన్నారు.

# వాసవి విద్యానికేతన్‌లో యోగా డే




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21) పట్టణంలోని వాసవి విద్యానికేతన్‌లో పదో అంతర్జాతీయ యోగా డే సందర్భంగా డైరెక్టర్ ప్రిన్సిపల్ కె రంగయ్య ఆధ్వర్యంలో పిల్లల చేత యోగాసనాలతో పాటు సూర్య నమస్కారాలు వేపించి వాటి యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి అందరూ గుర్తు పెట్టుకోవాలని, యోగాసనాలలో ముఖ్యంగా ప్రాణాయామం, తాడాసనం, వజ్రాసనం, పద్మాసనం చాలా ముఖ్యమైనవిగా పేర్కొన్నారు. వీటి వల్ల శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందూ పిల్లలకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, చురుకుదనం పెరుగుతుందని నైపుణ్యాభివృద్ధి కలుగుతుందని రంగయ్య వివరించారు. పీఈటీ ఆధ్వర్యంలో పిల్లలు యోగాసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీ రంజిత్ మాట్లాడుతూ వీటివల్ల పిల్లలకు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల పిల్లలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 21) మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో నేను బడికి పోతా మండల స్థాయి కమిటీ సమావేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నేను బడికి పోతా మండల స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో కిరాణా షాపులు, బైక్ మెకానిక్‌లలో, బట్టల షాపులలో,హోటళ్లలో అర్హత లేకుండా పనిచేస్తున్న బాల కార్మికులను వాలంటరీ ద్వారాగా పాఠశాలలో చేర్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవి కుమార్, ఎంపీడీవో తోట చందన, మున్సిపల్ కమిషనర్ కిరణ్, సోషల్, బీసీ వెల్ఫేర్, మండల విద్యాశాఖ అధికారి నాయక్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన తిరుపతి ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జూన్ 21) తిరుపతి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గురువారం సాయంత్రం శ్రీసిటీని సందర్శించారు. తొలిసారిగా శ్రీసిటీకి విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలతో పాటు ఇక్కడ అనుసరిస్తున్న భద్రతా విధానాలను వివరించారు. శ్రీసిటీ ప్రాంతం ఆంధ్రప్రదేశ్-తమిళనాడు సరిహద్దులో ఉన్నందున, డ్రగ్స్ రవాణా, అక్రమ మద్యం తరలింపు, స్మగ్లింగ్ వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు ఇక్కడ ఆస్కారం ఉందంటూ డాక్టర్ సన్నారెడ్డి ఎస్పీకి వివరించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, విద్యార్థులు, విదేశీ ప్రతినిధులు అధిక సంఖ్యలో ఉన్న శ్రీసిటీలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి శాంతిభద్రతలపై సమీక్షించారు. శ్రీసిటీ డీఎస్పీ జివిఎస్ పైడేశ్వరరావు, సీఐ భాస్కర్, ఎస్ఐ శ్రీకాంత్, శ్రీసిటీ సెక్యూరిటీ విభాగం జనరల్ మేనేజర్ రమేష్ తదితరులు ఎస్పీ వెంట పర్యటనలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కందుల నారాయణరెడ్డి

### టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆనంద సంబరాలు






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)
కందుల ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పొదిలి పట్టణంలో మార్కాపురం తెలుగుదేశం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా బాంబులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా ఆధ్వర్యంలో కందుల నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆనందోత్సవాల మధ్య షేక్ గౌస్ బాషా స్వీట్లు పంపిణీ చేశారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరెన్నో పదవులు పొంది పొదిలి అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. ప్రజల కోసం పార్టీలకతీతంగా తెలుగుదేశంపార్టీ పనిచేస్తుందన్నారు. కాలేషా, సుబ్బయ్య, సిద్ధిక్, లతీఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత పై అవగాహన సదస్సు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
ఉప రవాణా కార్యాలయం ఒంగోలులో స్కూల్, కాలేజీ, బస్సు డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమీషనర్ ఆర్ సుశీల, మోటార్ వాహన తనిఖీ అధికారులు ఏ.కిరణ్, ప్రభాకర్, కే. రామచంద్ర రావు, యల్ సురేంద్ర ప్రసాద్, రవి నాయక్ సహాయ తనిఖీ అధికారి, పరిపాలన అధికారులు, ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు. కాలేజీ, బస్సు డ్రైవర్లకు స్కూల్ , కాలేజీ బస్సులు నడుపునపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సవివరముగా వివరించారు. అనంతరం స్కూల్, కాలేజీ, బస్సు డ్రైవర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో కాలేజీ, బస్సు డ్రైవర్లకు ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు రాసి ఇచ్చారు. ఈ అవగాహన సదస్సుకు దాదాపు 200 హాజరయ్యారు.

# పొంగూరు నారాయణ అనే నేను...

### ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)
పొంగూరు నారాయణ అనే నేను.. శాసనసభ సభ్యుడుగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం... విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను....ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుడుగా పొంగూరు నారాయణ అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని... సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను...16వ శాసన సభ సమావేశాలను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య ప్రారంభించారు. తొలిసరిగా శాసనసభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.

# అంతర్జాతీయ 10వ యోగా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 21)
మాచర్ల పట్టణంలో అంతర్జాతీయ 10వ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఎస్ కే బి ఆర్ గ్రౌండ్ లో మాచర్ల పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ అధ్యక్షతన కూనిశెట్టి వెంకటేశ్వర్లు సమన్వయంతో జరిగింది. ఈ కార్యక్రమం ఆర్ఎస్ఎస్ జిల్లా బౌద్ధిక ప్రముఖ కనకంటి కోటేశ్వరావు యోగ టీచర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జరిశెట్టి బ్రహ్మయ్య విశిష్ట అతిథులుగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్లశ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు గర్నె శీను హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు మాట్లాడుతూ ప్రధాని మోడీ కృషి వల్ల యోగాకు ప్రపంచ ప్రాధాన్యత దక్కిందన్నారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం కోట్లాదిమంది ప్రజలు జరుపుకోవడం హర్షనీయమని అన్నారు. మన పూర్వీకులు ఎన్నో విలువైన ఆరోగ్య సూత్రాలను యోగా ద్వారా రేపటి తరాలకు ఉంచారని, ప్రతిరోజు యోగా చేయటం ద్వారా ఆయుష్‌ను పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్ బాబు, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు మారం వంశి, 22వ వార్డు టిడిపి, జనసేన నాయకులు బత్తుల నరసింహారావు దయాకర్, దినేష్ తదితర బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.




# యోగా ఆరోగ్య వరప్రదాయుని








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)
యోగా సంస్కృతి ప్రసాదించిన ఆరోగ్య వర ప్రదాయని అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయస్థానం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మన యొక్క ఆరోగ్యం మెరుగుపరుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక్క అరగంట సేపైనా యోగా చేయాలని, దీని ద్వారా మానసికంగా ఎంతో ప్రశాంతంగా ఉంటుందని చేసే పనిలో కూడా ఏకాగ్రత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు డి.అమ్మ నా రాజా, టి. రాజా వెంకటాద్రి, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ నరసింహ రాజు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే శ్యాంబాబు, సీనియర్ న్యాయమూర్తులు, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రధాన అధికారులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో అనేక వ్యాధులు అరికట్టవచ్చు

### డాక్టర్ జ్యోతి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 21)
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చేజర్ల మండలంలోని చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో ఆదురుపల్లి జడ్పీ హైస్కూల్ పిల్లలకు యోగా చేయడం వల్ల కలిగే లాభాలను వివరించి, వారితో యోగా చేయించారు. యోగాతో అనేక వ్యాధులు అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, సిహెచ్ ఓ మంజుల, ఎం.ఎల్.హెచ్ పి, ఏ.ఎన్.ఎం,ఆశా వర్కర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అనే నేను





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 21)
మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వెంకటేశ్వర సెంటర్‌లో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో అనంతరం ముఖ్య అతిధులు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్చు క్రాంతి కుమార్, మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతిరెడ్డి వేమిరెడ్డి అనే నేను



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)
ప్రశాంతిరెడ్డి వేమిరెడ్డి అనే నేను శాసనసభ సభ్యురాలిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యురాలైన ప్రశాంతిరెడ్డి వేమిరెడ్డి అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

# అంగరంగ వైభవంగా 108 కళశాలతో జైష్టాభిషేకం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)
శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు జ్యేష్ట మాసం జేష్ట నక్షత్రం సందర్భంగా మూలవిరాట్‌కు శుక్రవారం 108 కలశములతో జైష్టాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యక్కలి శేషగిరిరావు, శ్రావణి వెంకటేశ్వర్లు, పైడిమర్రి తిరుపాలు, పెరుమాళ్ళ భాస్కర్, కొండవీటి రాము, గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), మేడా నరసింహారావు, ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



# ప్రజలకు ప్రభుత్వం తరపున మెరుగైన సేవలు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 21)

## ప్రభుత్వ సేవలు వినియోగించుకునే దిశగా కార్యదర్శి ముందడుగు
## దళారీ వ్యవస్థకు ఇక్కడ తావు లేదు
## స్వచ్ఛందంగా అర్జీదారులు కార్యదర్శిని సంప్రదించి పనులు చేయించుకుంటున్నారు
## పంచాయతీ కార్యదర్శి జి రామకోటయ్య సేవలు మర్చిపోలేమంటున్న ప్రజలు

సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం తరపున అన్ని వేళలా ఇక్కడ సిబ్బంది ప్రభుత్వ సేవలను ప్రజలకు వినియోగించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని, ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదని గ్రామపంచాయతీ ప్రజలతోపాటు రాజకీయ విశ్లేషకులు కూడా చెప్పుకుంటున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం శుభ్రం పరిచే విధానంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తన కిందిస్థాయి సిబ్బంది ద్వారా పనులు వేగవంతం చేస్తున్నాడని పంచాయతీ జువ్వాది రామకోటయ్య పట్ల ప్రత్యేకంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి కార్యదర్శి జువ్వాది రామకోటయ్యని సంప్రదించిన తర్వాత ఇంటి పేరు మార్పిడి, కరెంట్ మీటర్లు, నూతనంగా ఇంటి కుళాయి వేయించుకోవడం మరణ, జనన సర్టిఫికెట్లుకు వచ్చిన వారు కార్యదర్శి కోటేశ్వరరావు ప్రభుత్వ సేవలు ప్రజలకు సద్వినియోగం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి అర్జీదారులకు వీలైనంత శరవేగంగా సకాలంలో పనులు పూర్తి చేయిస్తున్నాడని గ్రామపంచాయతీ ప్రజలు కార్యదర్శి రామకోటయ్యపై, సిబ్బంది పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా సరే నేరుగా కార్యదర్శి కోటేశ్వరరావుని సంప్రదించి వారికి సంబంధించిన ఆయా పనుల విషయాలపై ఆయనతో సంప్రదించిన తర్వాత వారి విన్నపాన్ని విని సంబంధిత వ్యక్తుల ద్వారా పనులు అర్జీదారులకు పూర్తిచేయిస్తున్నాడని గ్రామపంచాయతీ మహిళల తో పాటు రాజకీయ పార్టీ నాయకులు కూడా చెప్పుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు చేపట్టినప్పటి నుంచి పంచాయతీలో కార్యదర్శి జి.రామకోటయ్య తన సిబ్బందిని ఎప్పటికప్పుడు అలర్ట్ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాడని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న బిల్లు కలెక్టర్లు ప్రతిరోజు వారికి టార్గెట్ ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నివాస గృహాలకు సంబంధించిన ఇంటి పన్ను విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కఠినంగా వ్యవహరించి పంచాయతీ రాబడికి దగ్గరుండి ఇంటి పన్నులు వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి బిల్ కలెక్టర్ల ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి అన్ని రంగాల్లో గ్రామ పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ల ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి అన్ని రంగాల్లో గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి స్త్రీ, పురుషుడు తేడా లేకుండా ఎలాంటి వర్గ విభేదాలు రాజకీయ పార్టీలకు అతీతంగా వచ్చిన ఆయా వ్యక్తుల పట్ల కార్యదర్శి జి.రామకోటయ్య ఎలాంటి పైసా వారి వద్ద నుంచి ఆశించకుండా తనదైన శైలిలో ప్రభుత్వ సేవలు ప్రజలకు వినియోగించే విషయంలో వారికి సకాలంలో పనులు చేయించి ప్రజలకు అవసర మయ్యే ప్రభుత్వ సేవలు అన్ని విధాలుగా గ్రామపంచాయతీ కార్యదర్శి రామకోటయ్య నిక్కచ్చిగా నిజాయితీగా ప్రభుత్వ సేవకుడగా ప్రజలకు పనులు చేస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నాడని గ్రామ పంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు. నీతి నిజాయితీగా పనిచేసే సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి రామకోటయ్య ప్రభుత్వ సేవలు ప్రజలకు వెనకడుగు వేయకుండా చాకచక్యంగా పనులు సకాలంలో పూర్తి చేయిస్తున్న విషయం అర్జీదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఏ ఒక్క అర్జీదారుడు వద్ద కూడా ఏ ఒక్క నయా పైసా కూడా ఆశించకుండా నిజాయితీగా ప్రభుత్వ ఉద్యోగస్తుడి బాధ్యతలు గ్రామపంచాయతీ కార్యదర్శి రామకోటయ్య సేవలు ప్రజలకు ప్రతిరోజు అందిస్తున్న ఆయా పనుల కోసం వస్తున్న ప్రజలకు సకాలంలో పనులు పూర్తి చేయించడమే గాక వారికి దగ్గరుండి తన కిందిస్థాయి సిబ్బంది ద్వారా కాస్త వెనక ముందుగా పనులు చేయిస్తూ ప్రజలకు సింగరాయకొండ గ్రామపంచాయతీ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న కార్యదర్శి జి.రామకోటయ్య పట్ల సింగరాయకొండ మేజర్ యావత్తు ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ నీతి నిజాయితీగా పనిచేస్తున్న కార్యదర్శి రామకోటయ్య ప్రజా సేవలో ప్రజల పట్ల మెరుగైన సేవలు అందించడమే గాక తన క్రింది స్థాయి సిబ్బంది పనిచేస్తున్న విధి,విధానాలపై వారికి దిశ నిర్దేశం చేస్తూ కార్యదర్శి రామకోటయ్య. ఇప్పటివరకు ఈ గ్రామ పంచాయతీలో పని చేసిన పలువురు కార్యదర్శులు గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన వారే ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. కానీ సింగరాయకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జి.రామకోటయ్య, ప్రభుత్వ సొమ్ము తాకకుండా వచ్చిన ప్రతి రూపాయికి బిల్లు ఇస్తూ ప్రజల వద్ద నుంచి వస్తున్న అర్జీలు పరిశీలించి వారి వద్ద నుంచి ఎలాంటి రూపాయి కూడా ఆశించకుండా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్న రామకోటయ్య పనితీరుపై అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తాడిపత్రి చంద్రశేఖర్ అనే నేను శాసనసభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 21)

సార్వత్రిక ఎన్నికలలో తిరుగులేని ఘన విజయం సాధించి ప్రజా మన్నులు పొందిన తాడిపత్రి చంద్రశేఖర్ శుక్రవారం అసెంబ్లీలో యర్రగొండపాలెం నియజకవర్గ ఎమ్మెల్యేగా తాటిపర్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. దైవసాక్షిగా తనకు అప్పగించిన విధులను నిర్వర్తిస్తానని, రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తానని, సభా నియమాలకు కట్టుబడి ఉంటానని తాటిపర్తి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో పట్టణంలో నాయకులు బాణసంచా కాల్చి హల్చల్ చేశారు.

## ఆల్ఫా స్కూల్లో యోగా దినోత్సవ కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 21)

స్థానిక పొదిలి ఆల్ఫా స్కూల్‌లో నిర్వహించిన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు యోగా యొక్క గొప్పతనాన్నీ వివరించారు. యోగా దినచర్యగా చేయడం వల్ల దీర్ఘకాలిక వైద్యాలను సైతం నయం చేసుకోవచ్చని ఉపాధ్యాయులు వివరించారు. యోగా ఉపాధ్యాయులు విద్యార్థులకు కొన్ని ఆసనాలు, సూర్య నమస్కారాలు చేయించారు. ఈ కార్ర్యమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించేందుకు యోగా

### అడిషనల్ ఎస్పీ (ఏఆర్) జి శ్రీనివాసరావు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 21)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ, టౌన్ డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. యోగ అనేది ఆధ్యాత్మిక సమాజంలో కొన్ని వందల సంవత్సరాల నుండి భారతీయ వారసత్వ సంస్కృతిలో భాగమని, మనం ప్రపంచానికి అందించిన విలువైన బహుమతుల్లో ఒకటిగా వారు పేర్కొన్నారు. యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరుస్తుంది. యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రతీ ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యోగా యొక్క గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలోలో ప్రవేశపెట్టి, 2015 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21ని ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరుపుకుంటున్నామన్నారు. అనంతరం స్థానిక యోగ గురువు హెచ్‌సీ మురళి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ సిబ్బంది 100 మంది సామూహిక యోగాసనాలు చేశారు. అపాన వాయు ముద్ర, ప్రాణాయామం, చిన్మయముద్ర, జ్ఞానముద్ర, నమస్కార ముద్ర, ప్రార్థనలతో ప్రారంభించి, పలు యోగాసనాలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావుతో పాటు టౌన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సంతపేట సీఐ సుబ్బరాజు, ఆర్ఐ అడ్మిన్ శ్రీహరిబాబు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ ఎంటీ అంకమ రావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిట్ కేసుల్లో ఉన్న వారిపై చర్యలు తీసుకోండి

### మాస్ ఆర్గనైజేషన్ శివాజీ ఏపీ హోంశాఖ మంత్రికి ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

జిల్లాలో భూ కుంభకోణం కేసులో ఉన్న ప్రజా ప్రతినిధులు, వారి అనుచర బృందం, అందుకు పూర్తి సహాయ, సహకారాలు అందజేసిన ప్రభుత్వ అధికారుల పై, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శివాజీ లేఖ ద్వారా కోరారు. శుక్రవారం వెలగపూడిలోని ఏపీ సచివాలయంలోని హోం మినిస్టర్ వంగలపూడి అనిత ఛాంబర్ నందు మినిస్టర్ పేషిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఒంగోలులోని వివిధ పరిసర ప్రాంతాల్లో అనేకమంది సొంత భూమి కలిగి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను కలిగిన భూములను అసలు భూ హక్కుదారులకు తెలియకుండా నకిలీ స్టాంపులు ఫోర్జరీ సంతకాలతో దొంగ డాక్యుమెంట్లను సృష్టించి ఇతరులకు కోట్ల రూపాయలకు విక్రయించడమే గాక సబ్- రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించి కోట్ల రూపాయల స్కామ్‌కు నాటి అధికారపార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు,వారి అనుచర బృందం పాల్పడ్డారని అందుకు ప్రభుత్వ అధికారులు తప్పుడు సర్వే రిపోర్టులను, తప్పుడు ఫ్యామిలీ ధ్రువీకరణ పత్రములను అందజేసి, నకిలీ ఆధార్ కార్డులు ఆధారంగా రిజిస్ట్రేషన్ జరుపుటకు పూర్తి సహాయ, సహకారాలను అందజేశారన్నారు. ఈ విషయమైన ఏర్పడిన సిట్ కమిటీ కుంభకోణంకు పాల్పడిన వారందరిని గుర్తించి నిజమైన హక్కుదారులను విచారించడం వలన ఒంగోలు నగర మేయర్‌తో పాటు కొంతమంది కార్పొరేటర్లు సైతం సిట్ కేసులో ఇరుక్కున్నారని శివాజీ ఆరోపణ చేశారు. దీంతో సదరు నాటి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తీవ్రంగా నష్టం వాటిల్లడమే గాక, తనకు తన కుమారునికి తన ముఖ్య అనుచర బృందంకు చిప్పకూడు తప్పదేమోననే భయంతో అలకబూని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సిట్ అధికారుల విధులకు బ్రేక్ వేసి సిట్ వ్యవహారాలను నిలిపి వేశారన్నారు. అయితే సిట్ అధికారులు తప్పులు చేసిన పెద్దపెద్ద వారిని అరెస్టులు చేయకుండా చిన్న చితక వ్యక్తులను, భూకుంభకోణంకు ఎలాంటివి సంబంధం లేని కొందరు టిడిపి కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిపించి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. సాధారణ ఎన్నికలు దగ్గరపడగానే సిట్ వలన ప్రజలలో వ్యతిరేకత వస్తుందని భావించి యావత్ ప్రక్రియను నిలిపివేశారని, విస్తృతమైన ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా సిట్ కేసులలో ఉన్న వైసీపీ, కార్పొరేటర్లు, నాయకులు, ఇతరులపై యఫ్,ఐ,ఆర్ లో నమోదైన వారిని వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని శివాజీ ఆ ఫిర్యాదులో కోరారు.

## 7న ఈదుమూడిలో మాదిగల జన జాతర సభ

### విజయవంతం చేయాలని
### ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు కొమ్మూరి గరటయ్య మాదిగ పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 21)

ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో ఎంఆర్‌పీఎస్ ప్రకాశం జిల్లా కన్వీనర్ రావినూతల కోటి మాదిగ అధ్యక్షతన ఎంఆర్‌పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షుడు కొమ్మూరి గరటయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి జూలై 7- 2024 నాటికి 30 వసంతాల పూర్తవుతున్న సందర్భంగా మాదిగల జన జాతర సభను ఈదుమూడి కేంద్రంగా నిర్వహిస్తున్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో మాదిగ జాతి ప్రధాన లక్ష్యం ఎస్సీ వర్గీకరణ దిశగా పోరాడుతూ, సమాజానికి అనేక సంక్షేమ పథకాలను పోరాడి సాధించింది ఎంఆర్‌పీఎస్, భవిష్యత్‌లో మాదిగలకు సంక్షేమం, సమగ్రాభివృద్ధి, రాజకీయ రంగాలలో వాటి కోసం పోరాటం సాగిస్తూ యావత్ మాదిగ జాతిలో ఆత్మ స్థైర్యాన్ని ,ఆత్మ గౌరవాన్ని ఉద్యమ చైతన్యాన్ని నింపిన ఈదుముడి గడ్డను, ఆత్మగౌరవ స్థూపాన్ని సందర్శించుకుని ఆ స్ఫూర్తితో ఎమ్మార్పీఎస్ ఉద్యమ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెటేటి సుభాష్ చంద్రబోస్ మాదిగ,అత్యల శరత్ మాదిగ, రేణమాల మాధవ మాదిగ, పత్తిపాటి నాగయ్య మాదిగ,బక్క రాజు మాదిగ,గౌడుపేరు కృష్ణ మాదిగ,మల్లెల ప్రసాద్ మాదిగ, నతానేయులు మాదిగ, నాగర్జున మాదిగ, సురేష్ మాదిగ, రోశయ్య మాదిగ, సీమోను మాదిగ, సుధాకర్ మాదిగ, రాజేష్ మాదిగ, వెంగబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత మన అందరి బాధ్యత

### ఎంపీడీఓ టి పార్వతి



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జూన్ 21)

నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ టి పార్వతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత మన అందరి బాధ్యత అని, బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఇంటింటి సర్వే ద్వారా బడి బయటి పిల్లలను గుర్తించాలన్నారు. 6 నుంచి 18 సంవత్సరాల వయసు విద్యార్థులు తప్పనిసరిగా బడిబాట పట్టేలా చూడాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో డ్రాప్ ఔట్, నెవర్ ఎన్రోల్డ్ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు కె. కాశయ్య, సీవీ రమణారెడ్డిలు మాట్లాడుతూ బడి మధ్యలో మానిన విద్యార్థులు, అసలు బడికి రాని విద్యార్థులను వేర్వేరుగా గుర్తించి అందరినీ బడిలో చేర్పించేలా చూడాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని కుటుంబాలను సర్వే చేసి అందరూ చదువుకునేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ ఫర్వీన్, ఏపీఎం రఘునాథ్ బాబు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, హాస్టల్ వార్డెన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com